''ష్! అరవ కు. అందరూ ంటారు'' చిన్నగానే అయిన కరుకుగా కసు కున్నాడు విజయ్. అతని లిపి సరసానికి కువకువలా డుతూ ప్రతిస్ప దించబోయిన నయ ఆ కరకుదనం సూ టిగా గుండెల్లో చ్చుకున్న ట్లయి చిన్నబో యింది.

ఇంక ఆరోజు మె క్కుబడిగా గడి చిపోయింది. ప్రశా తంగా అటు తిరిగి నిద్రపోతున్న విజయ్‌ని చూస్తే చాలా ఈర్ష్య గా అన్పిం చింది. తన పనేదో తనది, తన సుఖం తను చూసు కుంటాడు. నా ఫీలిం గ్స్‌తో సంబంధం లేదు, కసిగా అను కుంది వినయ.


నిదురే రాని కళ్లు నీరవ నిశ్శబ్దంలో నిన్నటి అనుభవా లను గుర్తు తెచ్చు కుంటూ ఎక్కడికో చూపు సారించాయి.

**A అడల్ట్స్ ఓన్లీ కథ!**

ఐదారు సంవత్సరాలు ఒకరికోసం ఒకరు పడ్డ తపన, ఆవేదన చివరికి పెద్దల ఆశీర్వాదంతో పెళ్లిగా నిలబడింది. వారం రోజులకే సెలవు లేదంటూ బయలుదేరిన ఆ యువ జంటని ''మీ ఏకాంతం మేం పాడు చెయ్యం'' అంటూ ఇరుపక్షాల పెద్దలూ దీవించి ఒంటరిగానే రైలెక్కించారు. నిజానికి వాళ్లు కోరుకున్నదీ అదే!

ముచ్చటగా మూడు గదుల ఇల్లు. పెళ్లికి ముందే అతను కొన్న వస్తువులన్నీ తీసి నీట్‌గా, కగా సర్దింది. అంతకు ముందే ఆర్డర్ చేసిన పరుపు

**డి.వి.**



# థాంక్స్ టు డైలీ

వరి రావడంతో దాన్ని కూడ మంచం మీద వేసి ఇంటి దగ్గర్నుంచి తెచ్చిన తెల్లటి దుప్పటి తీసి పరిచిం . వంటగది కూడా శుభ్రంగా సర్ది పాలు పొంగించి పరమాన్నం చేసిం . నాది అనుకున్న సొంత ఇంట్లో తనకెంతో ఇష్టమైన అతని కోసం ప్రతీది అమర్చిపెడుతూ... ఆ అనుభూతి కొత్తగా మనసంతా గాల్లో తేలుతున్న ట్టు ఉందామెకి. ఫ్రెండ్స్‌ని కలిసి వస్తానని వెళ్లిన మనిషి త్వరగా వస్తే బావుండు ననుకుంటూ వంట కూడా పూర్తి చేసింది. తలారా స్నానం చేసి ఎప్పట్ను ంచో దాచిన పింక్ కలర్ స్లీవ్‌లెస్ నైటీ వేసుకుంది. దానిమీద లేస్‌తో ఉన్న ఓవర్‌కోట్.. పిచ్చి సెక్సీగా ఉంటుంది ఆ నైటీ.

సొంత ఇంట్లో మొదటి రోజుని గుర్తుండేలా సెల్రబ్రేట్ చేసుకోవాలని ఈ వారం రోజులుగా ఎప్పుడూ అనుకోలేదు.

కొలీగ్స్ అందరూ పెళ్లికళ ఎవర్లు అడుగుతుంటే టైమ్ తెలీలేదు అంటూ హడావుడిగా వచ్చాడు విజయ్. వస్తూనే బోల్డంత సందడి, సరదానీ మోసుకొచ్చినట్లు సంబరపడిపోయి ది ఆమె. ఇల్లంతా భలే సర్దేశావంటూ చాలా మెచ్చుకున్నాడు.

''తలస్నానం చేయించనా '' అంది వినయ ఏదేదో ఊహించుకుంటూ.

''నో మూడ్'' అంటూ నాలుగు చెంబులు గబగబా దిమ్మరించుకుని వచ్చి డైనింగ్ టేబిల్ ముందు కూర్చున్నాడు. అతను తెచ్చిన పూలు తలనిండా తురుముకుని తలుపులు గడి యవేసి వచ్చి కంచంలో అన్నం వడ్డించింది. తెల్లటి విశాలమైన వీపుమీద ముత్యాల్లా నీటి బిందువులు, చెంపల దగ్గర తడిసిన జుట్టు, ఎంతో ఫ్రెష్‌గా.. ముద్దొచ్చాడు ఆమెకి. పెళ్లికి ముందు ఇలాంటి రొమాంటిక్ టైమ్స్ కోసం ఎంతగా ఎదురుచూడలేదూ? ఎన్ని కలలు కన లేదూ? అవకాశం కోసం ఇన్నాళ్లకి చేతికంది వచ్చింది అనుకుంటూ చటుక్కున వంగి చిన్నగా చెవి కొరికింది. దానితో తను ఎంత హేపీ మూడ్‌లో ఉందో చెప్పే తాళం చెవి అతని చేతికిచ్చినట్లయింది. అతను మాత్రం ''అబ్బ! నీకు తొందరే!'' అని చిరునవ్వుతో కసిరాడు.

''ఏయ్! మనింట్లో మన ఇదే మొదటిరోజు. నీకేం అన్పించడం లేదూ?'' అంది మెడ చుట్టూ చేతులు వేసి భుజం మీద వాలుతూ.

''ఏమిటి అన్పించేది? ముందు నువ్వు కూడా అన్నం తిని లేస్తే అప్పుడు చెప్తాను ఏం చెయా లనిపిస్తోందో''

''అన్నం తినాలని లేదు. నీవే తినిపించకూడదూ'' గారాలు పోయింది వినయ.

''ఇంకా నయం. ఇవాళ అన్నం తినిపించమంటావ్, రేపు గిన్నెలు తోమమంటావ్. అన్నొదిలేయ్ తల్లీ'' అంటూ చెయ్యి కడుక్కుని లేచాడు.

''బొత్తిగా ఈస్థటిక్ సెన్స్ లేదు. మొద్దు మనిషి'' ఉక్రోషంగా గొణుక్కుంది.

కొత్తగా పెళ్ళయిన వాళ్లు ంతో సరదాగా ఉన్నట్లు, అన్నం కలిపి ేటితో ముద్దలు అందించుకున్నట్లు, రిగంగ స్నానాలాడినట్లు సినిమాల్లో దీ చూపిస్తారే... అంతా ఉత్తిదే. కాబోలు. అయినా అలా చేస్తే బాగానే ఉంటుందేమో. ఏమె ఆయనకి నచ్చద్దూ... మళ్లీ త సర్దిచెప్పుకుంది.

సొంత ఇంట్లో ఏవరి అడ


అదుపూ లేకుండా తెల్లవార్లూ అతని గుండెలమీద వాలి గారాలు పోతూ, ఉంగరాల జుట్టులో వేళ్లు పోనిచ్చి ఆటలాడుకుంటూ కువకువలూ, కిలకిలతో గడిపెయ్యాలని ఉదయం నుంచి ఊహించుకుంటున్న వినయ, పది నిముషాల్లో ఆ కాస్తా కానిచ్చి అటు తిరిగి నిద్రపోతున్న అతన్ని చూసి హతాశురాలైంది.

కిటికీలోనుంచి పరుపు మీదకి జలపాతంలా కురుస్తున్న వెన్నెల, అప్పుడప్పుడూ ఆగి ఆగి విన్పిస్తున్న పిట్టల అరుపులూ, డాబా మీదకి పాకి వెన్నెలలో నక్షత్రాల దండలా మెరుస్తున్న సన్నజాజిపూల తీగా, తలలో పూర్తిగా విడిచి గుబాళిస్తున్న మల్లెపూలూ, ఒంటిమీద మెత్తగా ఒరుసుకుంటున్న పింక్ శాటిన్ నైటీ... తనేదో స్వర్గంలో ఉన్నట్లు తోచింది. ప్రక్కనే శాపగ్రస్తుడైన గంధర్వ పురుషుడు గ్రీకు శిల్పంగా మారిపోయినట్లు, అతను వెన్నెలలో చిరుగాలికి కదులుతున్న ఉంగరాల జుట్టు అతని అందానికి హైలైట్. ఆ జుట్టంటే వినయకి ప్రాణం. హృదయంలో ఆర్తి అంతా డైరెక్ట్‌గా అతని బ్రెయిన్‌లో ఇంజెక్ట్ అయ్యేలా మునివే

## ఆల్‌రౌండర్

**అభినయం అంటే కేవలం అంగాంగ ప్రదర్శనలేనా- అని ప్రేక్షకులు అనకుండా నటనలో, భావప్రకటనలో కూడా నేను సిద్ధ హస్తురాలినే- అని అనిపించుకుంటానంటోంది 'నేహ'. వి.ఎం.సి.ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై యంగ్‌స్టార్ ఎన్టీఆర్ హీరోగా తయారవుతున్న చిత్రం ద్వారా తెలుగు తెరపైకి వస్తున్న నేహ గ్లామర్- ప్రేక్షకుల్ని ఎంతగా ఆకర్షిస్తుందో చూడాలి.**

**-మానస**



ళ్లతో ఆ జుట్టు అలా నిమురుతూ ఉంటే ఎంత హాయిగా ఉంటుందీ... అలా తేరిపార చూడగానే ఆపుకోలేని ఉద్రేకం నిలువెల్లా వణికించగా కొంచెం ముందుకి వంగి జుట్టులోకి వేళ్లు పోనిచ్చి మరో చెయ్యి గుండెల మీద వేసి గాఢంగా... అతి గాఢంగా ఎర్రటి అధరాల మీద ముద్దు ముద్ర వేసింది. ఆ తీవ్రతకి పరవశంతో కళ్లు అర మూతలయ్యాయి. మనసు ఆర్ద్రమై అమాయకంగా నిద్రపోతున్న అతన్ని బిగియారా కౌగిలించుకుని తనలో ఐక్యం చేసుకోవాలన్న తహతహ శరీరమంతా పాకింది.

అదీ క్షణం పాటే... అతను చటుక్కున లేచి కూర్చు జుట్టులో నుంచి చేతిని తోసేస్తూ ''ఇంకెప్పుడూ నా తలమీద చెయ్యి వెయ్యకు. ఐ హేట్ ఇట్

అన్నాడు కోపంగా.

''బట్ ఐ లవ్ ఇట్. నాకు నీ ంగరాల జుట్టంటే చచ్చేంత ఇష్టం'' అతని కోపాన్ని గుండెల్లో అదిమేసి అల్ల గా హాయిగా నవ్వింది వినయ.

అతను నవ్వలేదు. ''నీ జుట్టు పీక్కో'' అనేసి దుప్పటి నిండా ముసుగు పెట్టేసాడు.

నీతోనే నడవాలనీ, నీ పక్కనే పడుకోవాలనీ, నీ కళ్లల్లో కళ్లు పెట్టి చూస్తూ ప్రపంచాన్ని మర్చిపోవా నీ ఎన్ని సంవత్సరాల కల స్వామీ ఇది. చివరికి అది నిజమైన రోజు నువ్విలా .. ఇంకొక్క క్షణమైనా నిన్ను వదిలి వుండలేక పదహారు రోజుల పండుగ కు డా కాకుండానే పదిహేను వందల మైళ్ల దూరం ప్రయాణం చేసి నీతోపా రే వచ్చి ఇంకా పారాణి ఆరని పాదాలతో నీ ప్రణయ సామ్రాజ్యంలో అడుగు ట్టి శృంగార రసాధి దేవతనై సర్వ సుఖాలూ ధారపోస్తాను, పూల బ ణాలు గుప్పిస్తానంటే అంత ఉలుకెందుకు ప్రభూ!

అలా అనుకోగానే అల్లిప్ప క ళ్లో జలధారలు ఉప్పొంగాయి. ప్రపంచమంతా సముద్రానికి అవతలి తీ రంలో ఉండిపోతే ఇవతల ఒంటరిగా నిలబడి పోయినట్లు అన్పించింది.

'అమ్మాయికి ఎలా నచ్చితే అ నడుచుకో తల్లీ. నీతో వచ్చి పదిరోజులుండి కాపురం పెట్టించలేని అశ రాలిని' గుడ్లనీరు కుక్కుకున్న అమ్మ గుర్తొచ్చింది.

'నీ భావుకతతో బావగారిని ంపకే అక్కా! ప్రాతః సమీరాలూ, ప్రభాత సంధ్యలూ, హిమాలూ సుమా గా అన్నాడంటే నేను నిజంగానే కాశీ వెళ్లిపోయిన బావగారిని వెతుక్కు రావాలి' వేళాకోళమాడిన చిన్న తమ్ముడు గుర్తొచ్చాడు. ఒక్కసారిగా ఇరవై ంవత్సరాల అనుబంధాన్ని తెంపుకొని, కోటి ఆశలతో ఇతని చిటికెన వే పట్టుకుని వచ్చేసినా ఇంకా ఈ నిశిరాత్రి ప్రకృతి చీకటి గాఢ పరిష్వంగంలో ఒదిగిన వేళ అమ్మా నాన్న గుర్తుకు వచ్చారంటే కారణం ఇతను కాదా? ఇ రం ఒకరికి ఒకరై, ఇద్దరూ ఒకటే అయినప్పుడు ఇంకా నాది అనేది మిగిలి ంటుందా? నీలో ఏముందో నేను చెప్ప లేను కానీ, నిన్ను చూడకుండా, ఊహ లేకుండా క్షణం కూడా ఉండలేక పోతున్నానంటూ బుగ్గలు ముద్దా న ఆ నోటితోనేనా ఇంత కటువుగా మాట్లాడగలిగాడు? భార్యా భర్త ల్లో ఒకరు భావుకులై రెండోవారి సహకారం లేకపోతే ఇంక ఆ జీవితానికి అర్థ లేదు. అలా రకరకాలుగా ఆలోచిస్తూ ఏదో పోగొట్టుకున్నట్లు కూర్చుం డిపోయింది వినయ. ఉదయం లేస్తే మళ్లీ మామూలే! తన సహజమైన చి లిపితనంతో అతన్ని ఏదో అనడం, ఏదో ఆశించడం, నిరాశ పడడం మా మూలైపోయింది.

ఒక వారం గడిచింది. ఒకరోజు కొరియర్‌లో వచ్చిన పెద్ద అట్టపెట్టెని విప్పి ఆశ్చర్యపోయింది వినయ. ఒక్క క్షణం తర్వాత ఆమె మొహంలో సంతోషం, చిలిపితనం పోటీపడి చిందులేయ సాగాయి. కారణం అందులో ఉన్నవి పది కేజీల విడవడానికి సిద్ధంగా వున్న మల్లెపూలు. విజయ్ ఫ్రెండ్ హరీష్‌కి కూడా వీళ్లతోటే అదే ముహూర్తానికి పె యింది. హనీమూన్ అదీ ముగి మ కుని వచ్చి, ఈరోజే డ్యూటీలో జాయినయ్యాడు అతను. హరీ పంపిన ఆ వెరైటీ గిఫ్ట్‌ని మెచ్చుక కుండా ఉండలేకపోయింది వినయ. 'ఈరోజైనా జాగారం చేయించక తానా మొద్దూ!' అనుకుంటుం ఒళ్లంతా తీయటి పులకింతతో ప్పుకున్న మల్లె మొగ్గ అయింది. తెల్ల దేవతా పుష్పాల్లా విరిసిన అన్ని వ ల్లె

పూలనీ వాటి మత్తెన వాసననీ చూస్తున్న కొద్దీ ఒళ్లంతా తేలికై మబ్బుల్లో విహరిస్తున్నట్లుంది ఆమెకి.

ఎనిమిది దాటేవరకూ చూసింది. అతను ఇంకా రాలేదు. స్నానం చేసి నెల రోజుల తర్వాత మళ్లీ శోభనం నాటి తెల్ల జరీచీర కట్టుకుంది. ఇల్లంతా సాంబ్రాణి ధూపం వేసి ఏలకులు, మిరియాల పొడి దంచిన వేడిపాలు ఫ్లాస్క్‌లో పోసింది. వీలైనంత పెద్ద దండ తలలో తరుముకుంటుంటే మెడ మీద అతని పెదవుల స్పర్శ కాలుతున్నంత వెచ్చగా అన్పించింది. నిజంగా సర్‌ప్రైజ్ అవుతాడు. రియల్లీ వండర్‌ఫుల్ గిఫ్ట్ అనుకుంటూ పూలన్నీ దుప్పటి నిండా మెత్తగా పరిచింది. ఎవరి సుఖం వాళ్లు చూసుకోక తప్పదు అని చిన్నగా నవ్వుకుంటూ ఉండగానే బెల్ మోగింది.

అతనితోపాటూ ఎవరో అపరిచితుడు.

సిగ్గుతో తల దించుకుని లోపలకి వెళ్లబోతూ వుంటే- కేకేసి తనే పరిచయం చేసాడు తన ఆఫీసర్ రంగనాథ్ అని. ఆయనెవరో తల పైకెత్తకుండానే టీ తాగి తరుముతున్నట్లే వెళ్లిపోయాడు. అతన్ని పంపించి తలుపు గడియ పెట్టగానే ''విజయ్! నీకో సర్‌ప్రైజ్'' అంటూ బెడ్రూమ్‌లోకి లాక్కెళ్లింది.


చేయి విడిపించుకుని విసుగ్గా ఆమెనే చూస్తూ ''వాటీజ్ దిస్ వినయా. మా ఆఫీసర్‌కి బస్ మిస్సయిందని ఇలా లాక్కొచ్చాను. నీ అవతారం చూసి బిక్కచచ్చి టీ తాగి వెళ్లిపోయాడు పాపం! తెల్లచీరా, మల్లెపూలూ.. క్రేజీ ఇడియట్. నీకు వేరే ధ్యాసే లేనట్టుంది'' అని రుసరుసలాడుతూ లుంగీ తీసుకుని బాత్రూమ్ వైపు నడిచాడు.

'హే... విశ్వామిత్రా! ఎప్పుడూ రుసరుసలేనా స్వామీ. ఇటుచూడు బెడ్ ఎలా డెకరేట్ చేసానో' బరువుగా అప్పటికే దేనికో ట్యూన్ అయిన బాడీని అతని వీపుమీద ఆనిస్తూ అంది అతని మెచ్చుకోలుని ఆశిస్తూ.

''ఆ! సానికొంపలా తయారు చేసావు'' ఆమెని తోసి బాత్రూమ్‌లోకి వెళ్లిపోయాడతను.

ఒక్కసారిగా అగాధంలోకి తోసేసినట్లయింది. ఊపిరి ఆగిపోయిందన్పించింది. ఛ! ఈ మగాళ్లెందుకు చెప్పిందల్లా వినే భార్యలనే కోరుకుంటారు? రొమాంటిక్ ఐడియాస్, చిలిపితనం, సరసం మగాళ్లకే కానీ ఆడవాళ్లకి తగవా? చెయ్యేసి తనవైపు తిప్పుకుంటే తిరిగి కీ ఇచ్చిన మరబొమ్మల్లా ఒళ్లప్పగించి ఊరుకుంటే తప్ప ప్రేమతో, ఆర్ద్రతతో నీకోసమే నేనంటూ మనస్ఫూర్తిగా అణువణువు అర్పించుకునే అందాల బొమ్మలు రుచించరు కాబోలు. మనదేశంలో స్త్రీకి మనసులో భావాలని విప్పి చెప్పగలిగే స్వాతంత్ర్యం ఎప్పటికి వస్తుందో? 'నిద్ర పట్టడం లేదండీ'- అంటూ అన్యాపదేశంగా 'నీ గుండెల్లో పొదువుకుని లాలి పాడకూడదూ'' అని భార్య అంటే 'కానీ నాకు నిద్రొస్తోంది' అని విసుక్కునే భర్తే తనకి మంచి మూడ్ వస్తే 'పిల్లలని పడుకోబెట్టి త్వరగా రావోయ్!' అని ఆర్డర్ చేస్తాడు. అదే భార్య 'ఇవాళ ఒళ్లంతా బరువుగా ఏదోలా వుంది' అంటూ సిగ్గు విడిచి అతని సాన్నిధ్యం కోసం తహతహలాడితే 'బాగా తిని కొవ్వు పెరిగితే అలాగే వుంటుంది' అని ఆ మాటలని తేలిగ్గా కొట్టిపారేస్తాడు. పాతికేళ్లు కాపురం చేసినా భర్తమీద చెయ్యి వేసి తనవైపు తిప్పుకోలేని భార్యలున్న మన సమాజంలో ఆడాళ్లకి మనసులో శృంగారం మీద మోజే ఉండకూడదు కళ్లల్లో నీళ్లు తప్ప.

నిశ్శబ్దంగా మల్లెపూలన్నీ తీసి అట్టపెట్టెలో పోసేసింది. తలలో దండ కూడా తీసి అందులో పడేసింది. చీర మార్చుకుని నైటీ వేసుకుంది.



ఈలోగా స్నానం చేసి వచ్చిన భర్త, ''కైకేయిలా అలిగావా? అన్నీ తీసిపారేసావే. ఈ అలకలూ, తాపాలు తీర్చుకుంటూ పోతే చాంతాడులా పెరిగిపోతాయి కానీ, ఇవన్నీ నా ఒంటికి సరిపడవు. నాకు ఫైల్స్ చూసే పనుంది. నువ్వు పడుకో'' అనేసి ఫైల్స్ తీసుకుని ముందుగదిలోకి వెళ్లిపోయాడు.

ఎంత అందమైన రాత్రినీ, అద్భుతమైన మల్లెల పక్కనీ క్షణంలో కాలదన్నుకున్నావు అనుకుంది బాధగా.

క్రమంగా రెండు మూడు నెలల్లో పరిస్థితులకి రాజీ పడింది. కానీ మనసు మాత్రం రోజూ అతనితో కాపురం చేస్తున్నా ఇంకా తొలి ప్రియ సమాగమం కోసం ఎదురుచూస్తున్న నవవధువులాగే ఉంది. ఏదో తీరని అసంతృప్తి. అది శరీరానికి సంబంధించినది కాదు, మనసులోని వెలితి. మొగలిరేకుతో గుచ్చినట్లుండే అతని ప్రవర్తన ఆమె మనసులో శూన్యాన్ని నింపింది.

అప్పటికే పన్నెండు కావడంతో ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకుంది వినయ.

★ ★ ★

బెల్ గట్టిగా మోగడంతో ఉలిక్కిపడి లేచింది వినయ. తెల్లవారుఝామున మూడున్నర గంటలు. ట్రెయిన్ వచ్చేసిందా? అనుకుంటూ చెంగున మంచం దూకి ఒక్క అంగలో పరుగెత్తి తలుపు తీసింది.

ఎదురుగా అతనే!

వారం రోజులు ఆఫీస్ పని మీద హైదరాబాద్ వెళ్లి ఆరోజే వచ్చాడు. గుమ్మం పొడవునా అతను చిలిపిగా కన్నుగీటుతూ- వినయ కళ్లలో వారం రోజుల విరహం.

''లోపలికి రానిస్తావా? కళ్లనిండా చూసుకోవడమే సరిపోతుందా'' అన్నాడు తనే.

నిశ్శబ్దంగా అడ్డు తప్పుకుంది.

సూట్‌కేస్ క్రింద పెట్టి రెండు చేతులతో ఆమెను దగ్గరగా తీసుకున్నాడు. రెక్కలు విరిగిన గువ్వలా చటుక్కున అతని కౌగిలిలో ఇమిడిపోయింది ఆమె. వెన్ను మీద సుతారంగా నిమురుతున్న వేళ్ల స్పర్శ ఆమెలో కొండంత ధైర్యం నింపుతోంది. ఎప్పుడో తప్పిపోయిన తల్లి ఒడిలో చేరినట్లు- అదో రకమైన ఆనందంతో అతని గుండెల్లో తల దూర్చింది వినయ. మరింతగా పొదువుకున్నాడు అతను. నుదుటిమీద అతను సున్నితంగా పెట్టిన చిరుముద్దు ఎంతో ఆత్మీయంగా అనిపించి కళ్లు మూసుకుంది.

అప్పటికే బూట్లు విప్పుకున్న అతను వినయని రెండు చేతులతో ఎత్తుకుని అలాగే మంచం మీద పడుకోబెట్టాడు. అతని దగ్గర నుంచి మౌత్ ఫ్రెష్‌నర్ వాసన. తల వెంట్రుకల దగ్గర నుంచి కాలి బొటన వేలు వరకు తడి తడి ముద్దులతో ఆవేశంగా రెచ్చిపోతున్న అతన్ని చూసి ఇన్నాళ్లుగా మనసు మూలల్లో బలవంతంగా దాచేసిన కోరికలన్నీ రెక్కలు విప్పుకోసాగాయి. ఆపుకోలేని తమకంతో చిన్నగా చెవి దగ్గరికి ఏమంటాడోనని పెద్ద పెద్ద కళ్లని మరింత వెడల్పు చేసి భయంగా అతని మొహంలోకి చూసింది. అయితే అందుకు భిన్నంగా అతను మాత్రం అరమోడ్పు కళ్లతో ''కారీ ఆన్'' అంటూ చెవి దగ్గర గుసగుసలాడాడు. ఇంక అడ్డమేముంది?



ఐదు నిముషాల్లో అటు తిరిగి నిద్రపోయే అతను ఈరోజు కబుర్లాడుతూ, ఆడుతూ పాడుతూ కేరింతలు కొడుతూ గంటసేపు గడిపేసరికి ఆమె మనసు నిండిపోయింది. అంతవరకు ఒక్క మాట కూడా మాట్లాడపోయినా ఆమె మౌనం విజయ్‌కి ఎన్నో విషయాలు పూసగుచ్చినట్లు చెప్పింది.

వినయ్ తలని తన గుండెల మీదకి చేర్చుకుంటూ ''ఏమిటి ఇవాళ కొత్తగా ఉన్నాడని చూస్తున్నావా? నాది అనుకుని అల్మరాలో నుంచి తీసి నా సూట్‌కేస్‌లో పడేసుకున్న నీ డైరీ నువ్వు నాతో చెప్పలేకపోయిన కబుర్లన్నీ చెప్పింది. నిజానికి అది చదివిన మర్నాడే వచ్చెయ్యాలనిపించింది కానీ ఆఫీస్ పని కదా! ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ వినయా. నీ మనసు చాలా బాధ పెట్టినట్లున్నాను. కానీ దానికి నాది మాత్రమే పూర్తి బాధ్యత కాదు. రొమాన్స్ వంటింట్లో మొదలై బెడ్‌రూమ్‌లో ఆఖరవ్వాలన్న నీ కోరికకీ, విపరీతమైన వత్తిళ్లతో బాధపడే నా వృత్తికీ సరిపోదు. ఆ టెన్షన్స్‌తో చీటికి మాటికి నిన్ను కసిరేవాడిని. సారీ వినయా! సెక్స్ అంటే కేవలం రెండు శరీరాలకి సంబంధించినది కాదని నీ డైరీ నాకు చెప్పింది. ఇప్పటికైనా నీ మనసులో వెలితి తీరే ప్రయత్నం చేస్తాను. రేపే మన హనీమూన్ ఊటీకి. హాయిగా పది రోజులు ఈ జాబ్‌కీ, ఈ టెన్షన్స్‌కీ దూరంగా తిరిగి వద్దాం'' అంటూ టిక్కెట్స్ ఆమె చేతిలో పెట్టాడు.

అనిమిషంగా చూస్తూ వుండిపోయిన వినయని బుగ్గ గిల్లుతూ ''సాయంత్రం పది కిలోల మల్లెపూలు తెప్పించనా! మొన్న బాగా డెకరేట్ చేసావు'' అన్నాడు గుసగుసగా.

అప్పటికి తేరుకున్న వినయ- ''బాప్‌రే! ఇన్ని సర్‌ప్రైజ్‌లు నేను తట్టుకోలేను'' గుండెల మీద చెయ్యి వేసుకుంటూ అంది.

''నువ్వు ఏమీ తట్టుకోలేవు కానీ ఆశ మాత్రం లావు. కాస్త ఎడ్వాన్సయితే నా చేతుల్లోనే సోలిపోతావు. హా థాంక్స్ టు డైరీ'' అన్నాడు విజయ్.

## నిషా కలలు

**తెలుగు సినీ రంగంలోకి వచ్చి రాణిస్తున్న రీమాసేన్ అడుగుజాడల్లో మరో కలకత్తా సుందరి కూడా వస్తోంది. గ్లామరస్‌గా ఆకట్టుకునే 'నిషా' పుట్టింది, పెరిగింది కలకత్తాయే అయినా సినీస్టార్‌గా తన అదృష్టాన్ని మాత్రం దక్షిణాదిన పరీక్షించుకోవాలనుకుని 'కలలు కందాం రా...' అనే సినిమాలో నటించింది. కొత్తవాళ్లకి ఇక్కడ అవకాశాలు బాగా వుంటాయని, అందుకనే తన దృష్టిని ఇటువైపు మళ్లించానని చెబుతున్న 'నిషా'కి అదృష్టం ఎలా కలిసొస్తుందో మరి!**

-శ్వేత